| | | | |
|---|---|---|---|
| | a. | Nature of the Offences | 1.U/s.509 and 506 of IPC<br>Threatening & Criminal intimidation<br>2.U/s.448 and 427 of IPC<br>Trespassing and Mischief and cause damage<br>3.U/s.403,409,420,477-A,IPC & r/w 120(B) & 109 IPC, 12(b) & 13(c) of PC Act,1988<br>Misappropriation, Criminal Breach of Trust, Cheating and Falsification of Accounts |
| | b. | Case no. | 1.FIR NO.188/2023, Sultan Bazar Police Station<br>2.FIR NO.134/2018, Kachiguda, Police Station<br>3.FIR No.1/2010, CID PS Hyderabad |
| | c. | Name of the Court | 1.Nil<br>2.Nil<br>3.Nil |
| | d. | Whether charges have been framed or nor (Yes/No) | -No- |
| | e. | Date of conviction, if any | -NOT APPLICABLE- |
| | f. | Details of punishment undergone, if any | -NOT APPLICABLE- |
| | g. | Any other information required to be given | -NOT APPLICABLE- |

**(7) Name of the Constituency- 10-CHEVELLA**
**Name of the Candidate - KASANI GYANESHWAR**

| Sl.No. | | | |
|---|---|---|---|
| 1. | | Criminal antecedents | |
| | a. | Nature of the Offences | 1.U/s. 447, 420 r/w 120-B of I.P.C.<br>Misuse of Powers. |
| | b. | Case no. | 1.FIR No:43 of 1997, P.S. CID TS HYDERABAD |
| | c. | Name of the Court | CC No.19 of 2023, Hon'ble I Addl.Chief Judge Cum Spl.Judge for SPE & ACB Cases Court at Hyderabad. |
| | d. | Whether charges have been framed or nor (Yes/No) | -No- |
| | e. | Date of conviction, if any | -NOT APPLICABLE- |
| | f. | Details of punishment undergone, if any | -NOT APPLICABLE- |
| | g. | Any other information required to be given | -NOT APPLICABLE- |

**(8) Name of the Constituency- 12-NAGARKURNOOL(SC)**
**Name of the Candidate - PRAVEEN KUMAR REPALLE SIVA**

| Sl.No. | | | |
|---|---|---|---|
| 1. | | Criminal antecedents | |
| | a. | Nature of the Offences | 1.Sec.188 of IPC<br>It is alleged that, conducted public meeting at Munjampally Village and violated model code of conduct.<br>2.Sec.188 of IPC r/w 7 RIA<br>It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct.<br>3.Sec.395,307,427,171-F, r/w 34 of IPC<br>It is alleged that stopped the vehicle of the complainant and damaged the vehicle, snatched 25,000/- and attempted to kill.<br>4.Sec.143,341,188,r/w 149 IPC<br>It is alleged that being a member of an unlawful assembly conducted rally with BSP party flags beyond the permitted route.<br>5.153-A,295-A,298 R/W 34<br>It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth residence, language etc and doing acts prejudicial to maintenance of harmony |
| | b. | Case no. | 1.FIR No.90/2023, Bejjur PS, Kumarambheem, Asifabad District<br>2.FIR No:221/2023, Kagaznagar Town Police Station, Kumarambheem Asifabad District<br>3.FIR No:234/2023, Kagaznagar Town Police Station, Kumarambheem Asifabad District .<br>4.FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District<br>5.FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District |
| | c. | Name of the Court | 1.Hon'ble Judicial First Class Magistrate at Sirpur (Town).<br>2. Hon'ble Judicial First Class Magistrate at Sirpur (Town).<br>3. Hon'ble Judicial First Class Magistrate at Sirpur (Town).<br>4.Hon'ble Addl.Judicial First Class Magistrate at Surypet.<br>5.Hon'ble Prl.Junior Civil Judge cum Judicial First Class Magistrate at Karimnagar |
| | d. | Whether charges have been framed or nor (Yes/No) | -No- |
| | e. | Date of conviction, if any | -NOT APPLICABLE- |
| | f. | Details of punishment undergone, if any | -NOT APPLICABLE- |
| | g. | Any other information required to be given | -NOT APPLICABLE- |

**(9) Name of the Constituency- 11-MAHABUBABAD(ST)**
**Name of the Candidate - MALOTH KAVITHA**

| Sl.No. | | | |
|---|---|---|---|
| 1. | | Criminal antecedents | |
| | a. | Nature of the Offences | 1.U/s.171(e)(f)188 R/w. 34 IPC Sec.127(a) RP Act<br>Distributing Money to the Voters |
| | b. | Case no. | 1.FIR NO.121 of 2014 Police Station Gudur. |
| | c. | Name of the Court | CC.No:23/2016 SPL.JFCM(PCR) COURT AT WARANGAL |
| | d. | Whether charges have been framed or nor (Yes/No) | -YES- |
| | e. | Date of conviction, if any | 24.07.2021 |
| | f. | Details of punishment undergone, if any | 6-Months rigorous imprisonment and Rs. 10,000/- fine |
| | g. | Any other information required to be given | Section 171-E read with Section 171-B and Sections 188 of I.P.C. Case No:22 of 2021 Spl.Sessions Court of trial of criminal cases relating to MP's/MLA's imposed punishment of 6-months rigorous imprisonment and Rs. 10,000/- fine. The Hon'ble High Court of Telangana acquitted in Crl.Appeal No: 292 of 2021, dated 09.09.2021. |

**(10) Name of the Constituency- 17-KHAMMAM**
**Name of the Candidate - NAGESWARA RAO NAMA**

| Sl.No. | | | |
|---|---|---|---|
| 1. | | Criminal antecedents | |
| | a. | Nature of the Offences | 1.U/Secs. 353, 324, 332, 336, 337, 323, 504, 506,109 r/w 34 IPC<br>Alleged to have obstructed the duties of Public Servant<br>2.U/Secs 188 IPC and 123 of RP Act<br>Alleged to have held public meeting in violating election code. |
| | b. | Case no. | 1.Crime No:67/2010 of PS Dharmabad, Nanded District, Maharashtra State.<br>2.CR No 146/14 of PS Paloncha Town, Bhadradri Kothagudem District, Telangana State. |
| | c. | Name of the Court | 1.Crime No:67/2010 of PS Dharmabad, Nanded Dist.Mahastra State on the file of JMFC of Dharmabad.<br>2.CC.No:676/2014 3rd Addl.Judicial Magistrate of First Class(Criminal Court for Agency Areas), Bhadradri Kothagudem |
| | d. | Whether charges have been framed or nor (Yes/No) | 1.-No –<br>2.-Yes- |
| | e. | Date of conviction, if any | -NOT APPLICABLE- |
| | f. | Details of punishment undergone, if any | -NOT APPLICABLE- |
| | g. | Any other information required to be given | -NOT APPLICABLE- |
| 2. | | The reasons for the selection of the candidate selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at polls (not more than 100 words). | The competent body of the BRS party which is invested with the responsibility of selecting the candidate for General Elections to the House of the people (Lok Sabha)-2024 has gone into the merits and demerits of the above candidates and found their candidatures as opt and suitable for the following reasons: The above candidates are loyal to the party and unwavering in taking forward the programs of the leadership. Their experience in the public life is commendable and they represent all sections of the Telangana society. Apart from being that they are educated and held several positions in the society. The competent body has gone into the allegations on them and assessed the gravity of the cases and felt that these cases are bereft of any merit.<br>For the above reasons, the party came to the conclusion that the above candidates are proper and appropriate candidates in the General Elections to the House of the People (Lok-Sabha)-2024 to represent the people and become responsible for the holistic development of the Telangana State. |
| 3. | | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | The reasons which are explained in para number two above are equally applicable to this answer as far as the desirability of the selection of above candidates when compared with other aspirants without criminal antecedents. Besides that it is important to note here that the party has assessed various other aspirants who does not have any criminal cases on them are found they are nowhere near to the factors For which the party selected. |

*In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of the Constituency.

Sd/- Signature of the officer bearer of the Political Party
**Name and Designation : SOMA BHARATH KUMAR**
**: GENERAL SECRETARY**
Bharat Rashtra Samithi
Telangana Bhavan, Road No: 10,
Banjara Hills, Hyderabad-500034

# సీపీఎం మద్దతు కోరిన కాంగ్రెస్

- పార్టీ నేతలతో భట్టి సమావేశం
- రేవంత్ వ్యాఖ్యలపై వీరభద్రం నిలదీత
- డిప్యూటీ సీఎం నచ్చజెప్పే ప్రయత్నం
- భువనగిరిలో మాత్రం తమకే మద్దతివ్వాలని తమ్మినేని పట్టు
- అధిష్ఠానంతో చర్చించి చెప్తానన్న భట్టి

హైదరాబాద్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): పార్లమెంటు ఎన్నికల్లో మద్దతు కోరుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం సీపీఎం నేతలతో సమావేశమయ్యారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో భేటీ అయ్యారు. పార్లమెంటు ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ బీజేపీని ఓడించడమే లక్ష్యంగా తమతో కలిసివచ్చే పార్టీలకు మద్దతు ఇస్తామని చెప్తూనే, కేరళలో ప్రచారానికి వెళ్లిన సీఎం రేవంత్ అక్కడ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. వయనాడ్‌లో రాహుల్‌గాంధీకి మద్దతుగా బుధవారం ప్రచారం చేసిన రేవంత్ మాట్లాడుతూ గోల్డ్ స్మగ్లింగ్ కుంభకోణం నుంచి తాను, తన కుటుంబం బయటపడేందుకు ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఒప్పందం చేసుకున్నారని, అందుకనే ఈడీ కానీ, ఐటీ అధికారులు కానీ ఆయన వైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలను వీరభద్రం తప్పుబట్టారు. దేశవ్యాప్తంగా బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సీపీఎం పనిచేస్తున్నదని, రాష్ట్రంలోనూ బీజేపీ ఎదుగుదలను అడ్డుకుంటున్న తమపై ఇలాంటి ఆరోపణలు తగవని భట్టికి తేల్చిచెప్పారు. స్పందించిన మంత్రి ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేశారు. రేవంత్ ఆ వ్యాఖ్యలను ఏం సందర్భంలో చేశారో అడిగి తెలుసుకుంటానని పేర్కొన్నారు.

**భువనగిరిలో మద్దతివ్వండి**

భువనగిరి పార్లమెంటు స్థానానికి సీపీఎం అభ్యర్థి ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారని, కాబట్టి ఆ స్థానంలో కాంగ్రెస్ తమకు మద్దతివ్వాలని సీపీఎం నేతలు భట్టి వద్ద ప్రతిపాదించారు. స్పందించిన ఆయన ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి శనివారం నిర్ణయం చెప్తామని తెలిపారు. సీపీఎం నేతలతో చర్చల అనంతరం భట్టివిక్రమార్క మాట్లాడుతూ అధిష్ఠానం సూచన మేరకే ఇండియా కూటమిలో భాగమైన సీపీఎం నేతలతో సమావేశమైనట్టు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరినట్టు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ కలిసి పనిచేయాలని భావించినప్పటికీ కుదరలేదని పేర్కొన్నారు. అప్పుడు సీపీఎం అడిగిన సీట్లు ఇవ్వలేకపోయామని, భవిష్యత్తులో మాత్రం సీపీఎంకు అన్ని రకాలుగా సహకారం ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వామపక్షాలు తెలంగాణలోనూ కాంగ్రెస్‌కు మద్దతునిస్తాయని భావిస్తున్నట్టు పేర్కొన్నారు.

**భువనగిరి తప్ప మిగతా స్థానాల్లో మద్దతు**

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి మినహా అన్ని పార్లమెంటు స్థానాల్లోనూ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. భువనగిరిలో సీపీఎం అభ్యర్థికి కాంగ్రెస్ మద్దతు కోరినట్టు చెప్పారు. భువనగిరిలో కాంగ్రెస్ మద్దతు ఇవ్వకున్నా స్నేహపూర్వక పోటీ చేయాలని ఇరుపార్టీలు నిర్ణయించినట్టు చెప్పారు. భువనగిరి స్థానంలో సీపీఎం అభ్యర్థికి మద్దతు విషయంలో సీపీఐ కూడా కాంగ్రెస్‌తో చర్చించిన అనంతరం తుది నిర్ణయం ప్రకటిస్తామని వెల్లడించినట్టు తెలిపారు. లౌకికవాదాన్ని కాపాడేందుకు, బీజేపీని ఓడించేందుకు తమతో కలిసి వచ్చే వారికి మద్దతివ్వాలనేదే సీపీఎం ఉద్దేశమని తమ్మినేని స్పష్టం చేశారు.



తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని గృహలక్ష్మిలో ఇస్తానన్న రూ.2500 విషయమై ప్రశ్నిస్తున్న మైల్వార్ గ్రామ మహిళలు

# ఎంపీగా ఉండి ఏం చేశావ్..

- చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థికి నిరసన సెగ
- సొంత పార్టీ నాయకులే ప్రశ్నించడంతో వెనుదిరిగిన రంజిత్ రెడ్డి
- తాండూరు ఎమ్మెల్యేకూ తప్పని నిలదీత
- వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో ఘటన

వికారాబాద్, ఏప్రిల్ 19, (నమస్తే తెలంగాణ): గతంలో ఎంపీగా ఉండి ఏం చేశావంటూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని స్థానికులతో పాటు సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు నిలదీశారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంతో పాటు మైల్వార్, దామర్‌చేడ్ గ్రామాల్లో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి రంజిత్ రెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వీరిద్దరికీ చేదు అనుభవం ఎదురైంది. ఏకంగా రంజిత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో ఇబ్బందికర పరిస్థితి తలెత్తింది. బషీరాబాద్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని 25 రోజులు దీక్ష చేస్తే, ఎంపీగా పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. గతంలో ఇచ్చిన హామీలపైనే తాము ప్రశ్నిస్తున్నామని, దీనిపై సమాధానం చెప్పాలంటూ పట్టుబట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయంటూ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కూడా మహిళలు నిలదీశారు. రుణమాఫీపై ఇప్పటివరకు నిర్ణయమెందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. హామీలు నెరవేర్చాకే ఓట్లడగాలని స్పష్టం చేశారు. ప్రచారం చేసిన నాలుగు గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఎదురవడంతో, నేతలంతా చేసేదేమీ లేక పోలీస్ రక్షణలో వెనుదిరిగారు. వారం క్రితం తాండూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్‌లో ఇరువర్గాల మధ్య ఘర్షణ మరువకముందే, తాజాగా ఈ నిలదీతల అంశం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.



స్టేజీ ముందు ఆందోళన చేస్తున్న పటేల్ రమేశ్‌రెడ్డి వర్గీయులు

# కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు

- సూర్యాపేట నియోజకవర్గ సభ రసాభాస
- ఫ్లెక్సీపై ఫొటో లేకపోవడంతో రమేశ్‌రెడ్డి వర్గీయుల ఆందోళన
- బయటకు వెళ్లిపోవాలంటూ ఆగ్రహించిన జానారెడ్డి



సర్ది చెబుతున్న మాజీ మంత్రి జానారెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 19: సూర్యాపేట జిల్లా కాంగ్రెస్‌లో మరో సారి విభేదాలు భగ్గుమన్నాయి. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డితో శుక్రవారం జిల్లా కేంద్రంలోని రవి మహల్‌లో ఏర్పాటు చేసిన సూర్యాపేట నియోజకవర్గ కార్యకర్తల సమావేశం రసాభాసగా మారింది. అక్కడ స్టేజీపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి ఫొటో లేకపోవడంతో ఆయన వర్గీయులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలో రమేశ్‌రెడ్డి ఫొటో ఎందుకు పెట్టలేదో సమాధానం చెప్పాలని స్టేజీ మీద ఉన్న నాయకులను నిలదీశారు. నాయకులు సర్ది చెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ వినకుండా నినాదాలు చేస్తూ స్టేజీ ఎదుట అరగంట పాటు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కలుగజేసుకుని కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అతి చేస్తే మర్యాద దక్కదని, మీరు నిరసన చేస్తే మీ నాయకుడికే అవమానమన్నారు. పనికిరాని నినాదాలతో ఒరిగేదేమీ లేదన్నారు. ఇష్టం లేని వారు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోవాలని మందలించారు. అనంతరం పటేల్ రమేశ్‌రెడ్డి కలుగజేసుకుని కార్యకర్తలకు సర్ది చెప్పి సంయమనం పాటించాలని కోరారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ.. పటేల్ రమేశ్‌రెడ్డికి, తనకు ఎలాంటి బేదాభిప్రాయాలు లేవని, తమకు లేని విభేదాలు మీకెందుకని చెప్పడంతో నాయకులు, కార్యకర్తలు శాంతించారు. కాంగ్రెస్‌లో వర్గపోరు కొనసాగుతున్నదని, ఆ వర్గపోరే కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమవుతుందని అక్కడకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు చెప్పుకోవడం కనిపించింది.

# హుస్నాబాద్‌లో పిచ్చాసుపత్రి నిర్మించండి

- మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న మంత్రి పొన్నం
- కాంగ్రెస్ నేతలూ భయపడే పరిస్థితి
- బండి సంజయ్‌కు హుస్నాబాద్ తాజా, మాజీ సర్పంచ్‌ల వినతి

కరీంనగర్ విద్యానగర్, ఏప్రిల్ 19: కాంగ్రెస్ నేతలు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, ఇందుకు హుస్నాబాద్‌లో పిచ్చాసుపత్రిని ఏర్పాటు చేయించాలని ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు తాజా, మాజీ సర్పంచ్‌లు కరీంనగర్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత నుంచి హుస్నాబాద్ అసెంబ్లీ, కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఘర్షణ వాతవరణాన్ని సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ పిచ్చి పిచ్చి చేష్టలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. 'వెధవ, ముండకొడుకా' అంటూ రాయలేని భాషలో బూతులు తిడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలు సైతం పొన్నం వద్దకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ఆయన తీరు చూస్తుంటే మతిస్థిమితం కోల్పోయినట్టు ఉన్నదని తెలిపారు. ఆయన మెప్పు పొందేందుకు కొందరు కాంగ్రెస్ నేతలు ఇదే తీరులో వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారికి మానసిక చికిత్స అవసరమని భావిస్తున్నామని సర్పంచ్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆరూరికి 1+1 భద్రత

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌కు 1+1 పోలీసు భద్రత కల్పించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక ఆరూరికి ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే భద్రతను తొలగించడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. తనకు 2+2 భద్రత కల్పించాలని కోరుతూ ఆయన వేసిన పిటిషన్‌పై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి శుక్రవారం విచారణ జరిపారు. రాజకీయ కక్షతోనే ఆరూరికి భద్రత తొలగించారని ఆయన తరఫు న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీచేస్తున్న ఆరూరిపై ఎలాంటి దాడులు జరగకుండా చూసేందుకు భద్రత కల్పించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దీంతో ఆరూరికి 1+1 భద్రత కల్పించాలని డీజీపీతోపాటు వరంగల్ నగర పోలీస్ కమిషనర్‌కు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.